24 Nov 2024 - Page 8

# ఐఐటీ బాంబే బెస్ట్ స్పోకెన్ ఇనిస్టిట్యూట్ అవార్డు పొందిన సెయింట్ ఆన్స్ కళాశాల

**వేటపాలెం, నవంబర్ 23, ప్రభాతవార్త**




సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలకు ఐఐటీ బాంబే వారు బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డుతో సత్కరించడం జరిగిందని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్‌బాబు మాట్లాడుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబాయి నేషనల్ జియో స్పేటల్ అవార్డు 2024లో బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ ప్రతిష్ఠాత్మక అవార్డును పొందడం కళాశాలకే గర్వకారణమన్నారు. జాతీయ స్థాయిలో ప్రకటించిన ఈ అవార్డును ఇటీవల ఐఐటీ బొంబాయిలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌గా అందుకోవడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌లో విద్యార్థులకు వివిధ సాఫ్ట్‌వేర్ పాఠ్యాంశాలపై వీడియో పాఠాలను బోధించి, వాటిపై జరిగిన పరీక్షలలో కళాశాలలోని అత్యధిక విద్యార్థులు పాల్గొని ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఈ అవార్డును కళాశాల సాధించినట్లు తెలిపారు. బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డును కళాశాల పొందడంతో యాజమాన్యానికి డైరెక్టర్ డాక్టర్ సి.సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ఆంధ్రప్రభ
Estd 1938
www.prabhanews.com
Journalism first!

# బెస్ట్ స్పోకన్ ట్యుటోరియల్ అవార్డు సాధించిన సెయింట్ ఆన్స్

**వేటపాలెం, నవంబర్ 23 (ఆంధ్రప్రభ) :** స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ బెస్ట్ స్పోకెన్ ట్యుటోరియల్ అవార్డు సాధించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి వారు ప్రకటించిన నేషనల్ జియో స్పెటల్ అవార్డు 2024 లలో బెస్ట్ స్పోకెన్ ట్యుటోరియల్ ఇన్స్టిట్యూట్ అవార్డు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె .జగదీష్ బాబు తెలిపారు. జాతీయ స్థాయిలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును పొందడం కళాశాలకే గర్వకారణమని ఆయన అన్నారు.  ఈ అవార్డును ఇటీవల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు బొంబాయిలో జరిగిన ఒక కార్యక్రమంలో జగదీష్ బాబు అందుకున్నారు.  ఆన్లైన్లో విద్యార్థులకు వివిధ సాఫ్ట్వేర్ల పాఠ్యాంశాలపై వీడియో పాఠలను బోధించి , వాటిపై జరిగిన పరీక్షల్లో కళాశాలలోని అత్యధిక విద్యార్థులు పాల్గొని ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ఈ అవార్డును పొందినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.




అవార్డు అందుకుంటున్న సెయింట్ డాన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగదీష్‌బాబు

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు

# చీరాల సెయింట్ ఆన్స్ కు అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయస్థాయి అవార్డు

బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డు పొందిన చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి.




**చీరాల, నవంబర్ 23,పెన్ పవర్**

చీరాల సెయింట్ ఆన్స్ కళాశాలకు అత్యంత ప్రతిష్టా త్మకమైన జాతీయస్థాయి అవా ర్డు దక్కింది. చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, బెస్ట్ స్పోకెన్ ట్యూటోరియల్ ఇనిస్టిట్యూ ట్ అవార్డు పొందినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రా వు, కరస్పాండెంట్ యస్. లక్ష్మ ణరావు లు సంయుక్తంగా తెలి యజేశారు.ఇండియన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజి, బొంబా యి వారు ప్రకటించిన నేషనల్ జియో స్పేటల్ అవార్డు, 2024 లో బెస్ట్ స్పోకెన్ టుటోరియల్ ఇనిస్టిట్యూట్ అవార్డునుపొంది నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్ట ర్ కె. జగదీష్ బాబు తెలిపారు. జాతీయస్థాయిలో ఈ ప్రతిష్టా త్మక అవార్డును పొందడం, కళాశాలకే గర్వకారణం అన్నా రు. ఇటీవల ఇండియన్ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబా యి లో జరిగిన ఒక కార్యక్రమం లో, ఈ అవార్డును కళాశాల తరపున, డాక్టర్ కె. జగదీష్ బాబు అందుకున్నారు. ఆన్లైన్లో విద్యార్థులకు, వివిధ సాఫ్ట్వేర్ పాఠ్యాంశాలపై, వీడియో పాఠా లను బోధించి, వాటిపై జరిగిన పరీక్షలలో,కళాశాలలోని అత్య ధిక విద్యార్థులు పాల్గొని, ఉత్తీ ర్ణత సాధించిన సందర్భంగా ఈ అవార్డును సాధించినట్లు తెలి పారు. బెస్ట్ స్పోకెన్ ట్యూటోరి యల్ ఇనిస్టిట్యూట్ అవార్డును పొందిన సందర్భంగా, కళాశాల యాజమాన్యానికి, అక్రిడిటేష న్స్ డైరెక్టర్ డాక్టర్ సి. సుబ్బారా వు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ, విద్యార్థు లు అభినందనలు తెలియజే శారు.